W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

20-5-2025



## సిడిపిఓ తార అక్రమ వసూళ్లపై విచారణ

04

టేకులపల్లి - మహా: టేకులపల్లి మండలం ఐసిడిఎస్ ప్రాజెక్టులో సిడిపిఓ మంగతార అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారంటూ టేకులపల్లి-2 అంగన్వాడి టీచర్ కుంజ భద్రమ్మ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చెయ్యగా విచారణ చేపట్టి స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి విచారణ నిమిత్తం సిడిపిఓ మంగతార ప్రశ్నించగా నాకు తెలియకుండా సూపర్వైజర్లు వసూలు చేశారంటూ వాపోయారు



02

## బొగ్గు వెలిగించిన భూమికి చీకటి భాగ్యం!

ఇల్లందు - పేరులోనే ఉత్సాహం, గనుల్లోనే జీవితం. దేశానికి వెలుగులు పంచిన బొగ్గు బిగుసుకున్న ఈ భూమి, నేడు చీకటిలో మునిగిపోయింది. ఎప్పుడో కార్మికుల పోరాటాలతో, ప్రాణత్యాగాలతో నిల దొక్కుకున్న సింగరేణి సంస్థ - నేడు స్థానిక యువతను మరిచింది.



# నకిలీ విత్తనాలు రైతన్నా జాగ్రత్త!

## బిటి-3 విత్తనాల మాయకి రైతులు బలి అవద్దు

- విత్తనాల పేరుతో ప్రాణాలతో ఆటలు!
- గ్రామాల్లోకి చొచ్చుకొస్తున్న నిషేధిత విత్తనాలు



తెలంగాణలో వానాకాలం సాగు సీజన్ ప్రారంభానికి ముందే నకిలీ విత్తనాల ముఠాలు మళ్లీ మాయా చాటాలు మొదలుపెట్టాయి. రైతుల అమాయకత్వాన్ని, చదువుల లోపాన్ని, ఆశను ఆసరాగా చేసుకొని తక్కువ ధర, అధిక దిగుబడి అనే బూటకపు హామీలతో నకిలీ విత్తనాలు అమ్ముతున్నారు. "బిటి-3 విత్తనాలు" పేరిట నిషేధిత విత్తనాలను ప్రమోట్ చేస్తూ, ఆరోగ్యానికి హాని కలిగించే కంటెంట్ ఉన్న ఉత్పత్తులను గ్రామాల్లో తిరుగుతూ విక్రయిస్తున్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో పది మందికిపైగా కేన్సర్ బారినపడ్డారు. ఇది కేవలం వ్యవసాయ నష్టం మాత్రమే కాదు - ఆరోగ్యానికీ, భవిష్యత్తుకీ ముప్పుగా మారుతోంది.

10

ఖమ్మం, మహా



03

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

2024-25 విద్య సంవత్సరం ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు.



# బొగ్గు వెలిగించిన భూమికి చీకటి భాగ్యం!

## ఇల్లందు యువతకు ఉద్యోగం లేదు, అభద్రతే ఉంది

### సిరులు కురిపించిన గడ్డకు నిర్లక్ష్యమే ప్రతిఫలం?

### బొందల గడ్డగా మారుతోన్న బొగ్గుట్ట భవితవ్యమేనా?

### సింగరేణి ముట్టడించని అభివృద్ధి

**ఇల్లందు - మహా:** ఇల్లందు – పేరులోనే ఉత్సాహం, గనుల్లోనే జీవితం. దేశానికి వెలుగులు పంచిన బొగ్గు బిగుసుకున్న ఈ భూమి, నేడు చీకటిలో మునిగిపోయింది. ఎప్పుడో కార్మికుల పోరాటాలతో, ప్రాణత్యాగాలతో నిలదొక్కుకున్న సింగరేణి సంస్థ – నేడు స్థానిక యువతను మరిచింది. వనరులతో నిండిన గని ప్రాంతం అయినప్పటికీ... యువత నిరుద్యోగంతో అలమటిస్తోంది. వేతనాల పండుగలు మాయమయ్యాయి. కార్మికుల హృదయాల్లో దీపాల్లా వెలిగిన సంస్థ –ఇప్పుడు వారి వారసులకు వెలుతురు చూపడంలో విఫలమైంది. బొగ్గు వెలిగిన గడ్డగా పేరొందిన ఇల్లందు ఒకప్పుడు దేశంలో బొగ్గు ఉత్పత్తిలో కీలకంగా నిలిచింది. ఇక్కడి 21 ఇంక్లైన్లు, గనుల ద్వారా వేలాది మందికి ఉపాధి కల్పించబడ్డది. మొహరం పండుగ నాడు విషవాయువు లీకై ప్రాణాలు కోల్పోయిన కార్మికుల త్యాగం ఈ ప్రాంతం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. సింగరేణి కార్మికుల పోరాటాల ఫలితంగా సంస్థ ఎదిగింది. ఈ ప్రాంతానికి చెందిన కార్మికులు సంస్థకు ప్రాణం పోసారు. కానీ అదే సంస్థ వారి వారసులను మరిచిన విధానం బాధాకరం. ఇల్లందులో నేడు యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తోంది. ఎంతోమంది డిగ్రీలు, టెక్నికల్ అర్హతలతో సిద్ధంగా ఉన్నా, వారికి ఉపాధి దొరకటం లేదు. రాష్ట్రంలో, జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న మేగా జాబ్ మేళాలు ఇల్లందుకు దూరంగా ఉండటం, అధికారుల ఆసక్తి లేకపోవడమే దీనికి ప్రధాన కారణం. ఈ ప్రాంతం యువతను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక ఉపాధి పథకాలు, శిక్షణ కార్యక్రమాలు అమలు చేయాల్సిన అవసరం ఉంది.

#### కార్మికుల భావోద్వేగం.. వారసుల వ్యథ

గతంలో సింగరేణిలో పనిచేసిన కార్మికులు, నేడు వారి వారసులు నిరుద్యోగులుగా మిగిలారు. ఉద్యోగంలో ఉన్నప్పుడు సంస్థ కోసం త్యాగాలు చేసిన తండ్రుల వారసులకు ఉద్యోగం దక్కడం లేదు. ఉద్యోగ భద్రత కోసం పోరాడిన తరం, ఇప్పుడు తమ బిడ్డలకు భవిష్యత్ లేకుండానే చూస్తోంది. ఇది కేవలం ఉద్యోగ సమస్య మాత్రమే కాదు – సంస్థ మీద పెట్టుకున్న నమ్మకం మీద కొట్టొచ్చిన చెయ్యి.

#### సింగరేణి అధికారుల నిర్లక్ష్యం...

సింగరేణి అధికారులు ప్రస్తుతం ఏరియాలో ఉన్న అవకాశాలను విస్తరించడానికి నిర్లక్ష్యం చూపుతున్నారు. రామగుండం, భూపాలపల్లి వంటి ప్రాంతాల్లో నూతన నియామకాలు జరుగుతున్నా, ఇల్లందు ఆడపడుచులు, యువకులకు మాత్రం ఎలాంటి అవకాశం కల్పించకుండా విస్మరించారు. ఏరియా మనుగడను కాపాడాల్సిన వారి చేతే ప్రాంతం బొందల గడ్డగా మారింది.

### కార్యరహిత పాలన

ఎన్నికల సమయంలో ప్రతి నాయకుడూ ఇల్లందు అభివృద్ధిని ప్రాధాన్యతగా ప్రకటిస్తాడు. కానీ ఎన్నికల తరువాత ఆ హామీలు కాగితాలకే పరిమితం అవుతాయి. ప్రభుత్వం ప్రత్యక్షంగా రంగంలోకి దిగకుండా, ఏరియా అభివృద్ధిపై చొరవ చూపకపోతే యువత తీవ్ర నిరాశకు లోనవుతుంది. రాజకీయ నాయకుల హామీలను నమ్మిన ప్రజలు ఇప్పుడు మోసపోయామని బాధపడుతున్నారు.

### ప్రత్యామ్నాయ మార్గాల అవసరం

బొగ్గు గనుల మీద ఆధారపడి ఉండకుండా ఇతర పరిశ్రమలు, ఐటి కంపెనీలు, ఉద్యోగ శిక్షణ కేంద్రాలు ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉంది. ఎమ్మెస్ ఎం ఈ లు, వ్యవసాయ సంబంధిత ప్రాసెసింగ్ యూనిట్లు, టెక్నికల్ స్కిల్స్ సెంటర్లు వంటి వాటి ద్వారా కొత్త అవకాశాలు కల్పించాలి. యువతను వలస వెళ్లకుండా నిలుపుకోవాలంటే, ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు ఆవశ్యకం.

### ప్రాంతీయ అసమానతలు

ఇల్లందు యువత ఇప్పుడు ప్రాంతీయ అసమానతలను ప్రశ్నిస్తోంది. రామగుండం వంటి ప్రాంతాలకు ఉద్యోగాలు మంజూరవుతుంటే, బొగ్గు గనుల కేంద్రంగా ఉండే ఇల్లందుకు నిష్క్రమణ శబ్దం మాత్రమే మిగిలుతోంది. ఉద్యోగ మేళాలను దూర ప్రాంతాల్లో నిర్వహించడం ద్వారా స్థానిక యువతను పక్కన పెట్టడం తీవ్ర ఆగ్రహానికి దారి తీస్తోంది. యువజన సంఘాలు, కార్మిక సంఘాలు ఉద్యమాల బాట పట్టే పరిస్థితి వచ్చింది.

### చరిత్రలో ఇల్లందు స్థానాన్ని నిలబెట్టే దిశగా పరిష్కార మార్గాలు

ఇల్లందును తిరిగి వెలుగుల బాటలో నడిపించాలంటే సమన్విత దృష్టికోణం అవసరం. సింగరేణి అధికారులు, ప్రభుత్వ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు కలిసి అభివృద్ధి కార్యాచరణ రూపొందించాలి. ఉద్యోగ అవకాశాలు, విద్యా మౌలిక వసతులు, పారిశ్రామిక ప్రోత్సాహం, యువతకు మార్గదర్శన కేంద్రాలు, టెక్నికల్ శిక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. ఇప్పటికైనా పాలకులు, అధికారులు మేలుకొని ఇల్లందును బొందల గడ్డగా కాక, బంగారు గడ్డగా మార్చే మార్గాన్ని ఎంచుకుంటే చరిత్రలో వారికి మంచి పేరు మిగులుతుంది. లేకపోతే... ఇల్లందు చరిత్ర ఒక విషాదగాథగా మాత్రమే మిగిలిపోతుంది.

ఇల్లందు -ఒకప్పుడు దేశానికి వెలుగు ఇచ్చిన ప్రాంతం. నేడు చీకటిలో మిగిలిపోవడమంటే... అది కేవలం బొగ్గు గనుల సమస్య కాదు. అది పాలకుల దారుఢ్యం, అధికారుల జవాబుదారీతనం, ప్రజల నమ్మకంపై వున్న ఓ పరీక్ష. ఆ పరీక్షలో మనం ఉత్తీర్ణులమవ్వాలంటే నేడు తీసుకునే నిర్ణయాలే కీలకం. యువత భవిష్యత్తును వెలుగులోకి తేవాలంటే ఇప్పటినుంచే మొదలుపెట్టాలి!

FOLLOW: @ANNTELUGU
20-5-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# అర్జీలు వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, మహా:** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి అర్జీలను స్వీకరించారు. ఎం. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన 7వ తరగతి చదువుతున్న వి. దివ్య, తనకు బోనకల్ గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎస్.సి. అభివృద్ధి అధికారికి రాస్తూ వెంటనే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం, మే 19 (మహా):** 2024-25 విద్య సంవత్సరం ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మే నెల 22వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, రెండవ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం రెండున్నర గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఈసారి పరీక్షల్లో ఆదివారం కూడా పరీక్ష నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు మొత్తం7635 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 24 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకు అనుగుణంగా ఆర్టీసీ బస్ రవాణా సదుపాయం కల్పించాలని ఆర్టీసీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# సరస్వతి పుష్కరాల్లో స్నానం చేసిన ఎమ్మెల్యేలు



**వైరా, మహా:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వరం త్రివేణి సంగమంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రభుత్వ విఫ్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సతీసమేతంగా పుష్కర స్నానం చేశారు. ఈ నెల 15 నుంచి 12 రోజుల పాటు సరస్వతి పుష్కరాలు జరుగుతుండగా, గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదులు కలిసే త్రివేణి సంగమం వద్ద రాష్ట్ర ప్రభుత్వం పుష్కరాలను మొదటిసారిగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు దేవాలయ దర్శనం చేసి, వైరా నియోజకవర్గ ప్రజల క్షేమం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏర్పాట్లను పరిశీలించిన వారు అధికారులు చేసిన ఏర్పాట్లు చాలా మంచిగా ఉన్నాయని ప్రశంసించారు. ప్రజలందరూ పుష్కర స్నానంలో పాల్గొని పుణ్యం పొందాలని ఎమ్మెల్యేలు పిలుపునిచ్చారు.



# పిడుగుపాటు

## 17శాల్తీలు జీవాలు మృతి, మహిళ తీవ్రగాయాలు



**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం పాటిమీదిగుంపు సమీపంలో సోమవారం పిడుగుపడిరది. ఈ పిడుగుపాటుకు అక్కడి ఉన్న గొర్రెలు, మేకలు మృతి చెందగా గొర్రెల కాపరికి తీవ్రగాయాల్కె ఆసుపత్రిపాల్కెంది. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. బాజుమల్లాయిగూడెంకు చెందిన మద్దెల లక్ష్మి తమ గొర్రెలు, మేకలను పాటిమీదిగుంపు సమీపంలో మేపటానికి వెళ్లింది. సోమవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం రావటంతో జీవాలు చెట్టు క్రిందకు చేరాయి. ఈక్రమంలో చెట్టు సమీపంలో పిడుగు పడటంతో చెట్టుక్రింద ఉన్న 17 మేకలు, 4 గొర్రెలు, ఒక కుక్క మృతి చెందాయి. గొర్రెల కాపరైన మద్దెల లక్ష్మి స్పృహ తప్పి పడిపోయింది. చుట్టుపక్కల వారు చూచి గ్రామస్తులకు కబురు చేయగా వారు వచ్చి లక్ష్మిని ఖమ్మం అసుపత్రికి తరలించారు. పిడుగు పాటుతో సుమారు రూ. 2లక్షల జీవాలు మృతి చెందాయని గ్రామస్తులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

## అదనపు కట్నం కేసుల మూడేళ్ల జైలు

**సత్తుపల్లి, మహా:** అదనపు కట్నం కోసం భార్యను వేధించిన కేసులో భర్తకు మూడేళ్ల జైలు శిక్ష, పది వేల రూపాయల జరిమానా విధిస్తూ అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ న్యాయాధికారి గౌరవ వి.శివ రంజని సోమవారం తీర్పు ఇచ్చారని సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తులింగయ్య తెలిపారు. ఏన్కూరు మండలం తూతి లింగన్న పేట కు చెందిన నామ నరేష్ (34) అనే నిందుతుడు పెళ్లి అయిన రెండేళ్ళ నుండి తన భార్య తేజశ్రీ ని అదనపు కట్నం కోసం నిత్యం చేస్తున్న మానసికంగా, శారీరకంగా వేధింపులను తట్టుకోలేక 2019 జూన్ 9 ఆత్మహత్య కు పాల్పడిందని, మృతురాలు తండ్రి ఫిర్యాదుతో స్థానిక ఏన్కూరు పోలీస్ స్టేషన్ లో కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశామని తెలిపారు. సాక్ష్యాధారాలు, ఇరుపక్షాల వాదనలు పరిశీలించిన గౌరవ న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ పి.స్వప్న, యండీ ఇషాద్ వాదించారు. ప్రాసిక్యూ షన్ కు సహకరించిన ఏసీపీ రఘు, ఏన్కూర్ అప్పటి ఎస్సై పవన్ కుమార్, ప్రస్తుత ఎస్సై ఉఫాతుల్ రఫి, సీడీఓ. డి.భారత్, లైజన్ అధికా రులు కె.శ్రీకాంత్, డి. నాగేశ్వరరావు, హెూంగార్డు శ్రీనివాస్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# గిరిజనుల భూములు కబ్జాకు గురైతే ఉపేక్షించేది లేదు

**టేకులపల్లి - మహా:** గంగారం ఉమ్మడి పంచాయతీ.. కిష్టారం లచ్చగూడెం గంగారం సంపత్ నగర్ వజ్జోనిగూడెం చర్ల పెల్లి రోడ్డు గుంపు టేకుల గుంపు ఉలవ చలక గ్రామాలలోని గిరిజన రైతులు నాయకులు ఈరోజు గంగారం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు.. ఈ సమావేశంలో భూభారతి చట్టంపై చర్చించి ప్రభుత్వానికి స్థానిక శాసనసభ్యులకు దరఖాస్తు సమర్పించాలని కోరారు. ఈ సందర్భంగా గంగారమ్ మాజీ సర్పంచ్ పాయం సమ్మయ్య మాట్లాడుతూ.. ముఖ్యంగా సంపత్ నగర్ గ్రామానికి చెందిన అబ్బినేని సాంబశివరావు భూ వివాదం పై వరుసగా పత్రికలలో కథనాలు వస్తున్నందున సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలిపారు అసలు సాంబశివరావుకు ఆ సర్వే నెంబర్లు భూమిలేదని ఆ సర్వే నెంబర్లు మిట్టపల్లి గ్రామానికి చెందిన గిరిజన రైతులవని అన్నారు వజ్జోని గూడెం గ్రామ సమీపంలో సిఐ నర్సయ్య భూమి విషయమై సభ్యులు అందరూ అండగా ఉండాలని గిరిజనుల భూములు కబ్జాకు గురైతే ఉపేక్షించేది లేదని అన్నారు ఈ కార్యక్రమంలో గంగారం మాజీ సర్పంచ్ పాయం సమ్మయ్య జోగా రామనాథం కొరస మల్లయ్య కొమరం చిట్టిబాబు మెట్ల వెంకటేశ్వర్లు కల్తీ కృష్ణయ్య మూతి కృష్ణయ్య బోల్లి కృష్ణ మూతి లింగారావు పాల్గొన్నారు

# అలా వచ్చి.. ఇలా వెళ్లారు!

## మేలో విచారణ పంటల కోసిన తరువాత పోల్యూషన్ ఎలా కనిపిస్తుంది

### ఎవరి కోసం విచారణ అంటూ రైతులు అగ్రహాం నియంత్రణ మండలి వద్ద ఆత్మహత్యలు చేసుకుంటాం

### అప్పలనరసింహాపురం ఫ్యాక్టరీ బాధిత రైతుల హెచ్చరిక



**నేలకొండపల్లి, మే 19 మహా:** ఫ్యాక్టరీల వలన తమ పంటలు నష్టపోతున్నామని...మూగ జీవాల కు ప్రాణాలకు ఇబ్బందిగా మారుతుందని... రైతులు, కూలీలు పొలాలలో తిరగలేకపోతున్నామని బాధితులు కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ వచ్చిన అధికారులు ఇలా వచ్చి..ఆలా వెళ్లారని రైతులు మండిపడ్డారు. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని అప్పలనరసింహాపురం లో ఉన్న ఓ ఐరన్, మరో కెమికల్ ఫ్యాక్టరీ వలన ఆ పరిసర ప్రాంతాలలోని పంటలు దుమ్ము, దూళి, పొగ, నీటి కాలుష్యం తో పంటలే కాక..పశు వులు, రైతులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని.. బాధిత రైతులు ఫ్రిబవరి 3 న చెన్నై, హైద్రాబాద్ లోని కాలుష్య నియంత్రణ మండలి కి ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో పంటలపై పడ్డ దుమ్ము, దూళి తో అధ్వానంగా ఉన్నాయి. కానీ ఆ సమయంలో రాకుండా పంటలు అన్ని కోసిన తరువాత కాలుష్య నియంత్రణ మండలి టాస్క్ ఫోర్స్ సభ్యులు శ్రీధర్, గోపాల్, కొత్తగూడెం కాలుష్య నియంత్రణ మండలి ఏఈ అజయ్ లు సోమవారం క్షేత్ర స్థాయిలో విచారణ కు వచ్చారు. అది కూడ ఇలా వచ్చి...ఆలా వెళ్లారని రైతులు భగ్గుమన్నారు. పంటలు ఉన్న సమయంలో వస్తే...రైతుల ఇబ్బందులు, బాధలు కనిపించేవి. కానీ అధికారులు అక్కడ ఏమీ లేని సమయంలో వచ్చి ఏమీ విచారణ చేస్తారని మండిపడ్డారు. విచారణ లో ఏమీ లేదని వ్రాయటానికే వచ్చారా అని నిలదీశారు. కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు విచారణ ఎవరికి ప్రయోజనం చేకూరుతుందని రైతులు వాపోయారు. ఈ సందర్భంగా రైతు ప్రతినిధులు మాట్లాడారు... తాము గతంలో కూడ పంటలకు జరిగే నష్టం ను ఆధారాలతో సహా అందించామని.. కానీ నేటి వరకు న్యాయం జరగలేదని అన్నారు. వెంటనే ఫ్యాక్టరీల పై తగిన చర్యలు తీసుకుని రైతులకు న్యాయం జరగకపోతే కాలుష్య నియంత్రణ మండలి వద్ద పురుగుల మందు తాగి బాధిత రైతులంతా ఆత్మహత్యలు చేసుకుంటామని హెచ్చరించారు. తమ గోడు పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు ఎలగాల మీరయ్య, జిడుగు లక్ష్మినారాయణ, బీ. భాస్కర్, వెనికె చేసుకుంటామని హెచ్చరించారు. తమ గోడు పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు ఎలగాల మీరయ్య, జిడుగు లక్ష్మినారాయణ, బీ. భాస్కర్, వెనికె రామారావు, వై.పిచ్చయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డును పరిశీలించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి



**చింతకాని,మే19(మహా):** మండల పరిధి లోని జగన్నాధపురం నుండి మత్కేపల్లి క్రాస్ రోడ్డు వద్దకు నిర్మిస్తున్న రోడ్డు పనులను,నాణ్యతను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు సోమవారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో మండ లంలోని ప్రతి గ్రామానికి ప్రజలు సులభంగా ప్రయాణించడానికి భట్టి విక్రమార్క ఎంత కృషి చేస్తున్నారు అని తెలిపారు. ఈకార్యక్రమంలోజోన్ ఇన్చార్జులు బందెల నాగార్జున, తూము కోటేశ్వరరావు మండల సేవాదళ్ అధ్యక్షులు పర్చగాని సతీష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అరువూరి వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు తోటకూరి అప్పారావు, గోవిందరావు, కాంగ్రెస్ నాయకులు తోటకూరి హరీష్, తాళ్లూరి రమేష్, తన్నీరు పుల్లారావు, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెట్టల కృష్ణ, గమ్మిడి ప్రసాద్,యాగ్రమల ప్రసాద్, యారమాల రామనాథం తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మలింగేశ్వర విగ్రహప్రతిష్టలో మాజీ జడ్పీటీసీ పైడి



**దమ్మపేట ,మే 19 మహా:** మండలానికి చెందిన మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు సోమవారం ఆత్మలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్నారు. పాల్వంచ పట్టణ పరిదిలోని గొల్లగూడెం గ్రామంలో వైభవంగా ప్రతిష్టించిన విగ్రహాలకు కుంభాభిషేకం భక్తి శ్రద్దలతో ఆయన చేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త మచ్చా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆనాడు దమ్మపేట మండలం నుండి పైడి వెంకటేశ్వరరావు పంపిన వెదురు కలపతో ఈ ఆలయాన్ని ఆరోజుల్లో నిర్మాణం చేశామని ,నేడు ఈ ఆలయం దిన దినాభివృద్ధి చెంది విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి నోచుకోవడం జరిగిందన్నారు. దీనంతటికి ముఖ్యంగా ఆనాటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చలువే కారణమన్నారు. అనంతరం పైడిని ఆలయ ధర్మకర్త శాలువాతో సత్కరించి ,వేద పండితుల చే ఆశీర్వచనాలు అందజేశారు.

## రైతు పొలంలో పెన్సింగ్ ధ్వంసం



**నేలకొండపల్లి, మే 19 మహా:** రైతు పొలం కు వేసిన పెన్సింగ్ ను ధ్వంసం చేయటంతో పాటు...పాతిన రాతి మొగరాళ్ల ను విరగగొట్టిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. బాధితుడు కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని మంగాపురంతండా కు చెందిన ధీరావత్ రాధాకృష్ణమూర్తి అనే రైతుకు చెందిన పొలంకు వేసిన పెన్సింగ్ ను పాతిన మొగరాళ్ల ను గుర్తు తెలియని వ్యక్తులు విరగొట్టారని బాధితుడు తెలిపారు. ఇది ఇలా ఉండగా తాము గ్రామంలో ధాన్యం వ్యాపారం, ఫెర్టిలైజర్స్ దుకాణం ను నిర్వహిస్తున్నానని.. తన పై కక్ష పెంచుకుని ఇలా చేసి ఉంటారని బాధితుడు వాపోయారు. భవిష్యత్ తో నాపై కూడ దాడి చేస్తారని అనుమానంగా ఉందని... సమగ్ర విచారణ చేసి న్యాయం చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## సోమశేఖర్ మృతిపై జరపాలి



**భద్రాద్రి కొత్తగూడెం, మే 19 (మనంప్రతినిధి):** కొత్తగూడెం మున్సిపల్ శాఖలో పారిశుధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న మేడి హరి కుమారుడు మేడి సోమశేఖర్ (15) అనుమానాస్పద మృతిపై న్యాయ విచారణ జరిపించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సంబంధిత పోలీస్ శాఖా అధికారులను కోరారు. సోమశేఖర్ మృతదేహాన్ని సోమవారం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో సందర్శించి ప్రగాఢ సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు, కుటుంబ సభ్యులను ఓదార్చి దైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ సోమశేఖర్ మృతిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని, ఈ అనుమానాలను నివృత్తి చేయాలనీ, న్యాయ విచారణ జరిపి కుటుంబానికి న్యాయం చేయాలనీ కోరారు. తల్లిదండ్రులకు కడుపాకోత తీర్చలేనిదని, తల్లిదండ్రులు దైర్యంగా ఉండాలని కోరారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు లగడపాటి రమేష్, బత్తుల నాగరాజు,నవీన్, సుధాకర్ తదితరులు వున్నారు.

## సిడిపిఓ తార అక్రమ వసూళ్ల పై విచారణ

**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం ఐసిడిఎస్ ప్రాజెక్టులో సిడిపిఓ మంగతార అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారంటూ టేకులపల్లి-2 అంగన్వాడి టీచర్ కుంజ భద్రమ్మ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చెయ్యగా విచారణ చేపట్టి స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి విచారణ నిమిత్తం సిడిపిఓ మంగతార ప్రశ్నించగా నాకు తెలియకుండా సూపర్వైజర్లు వసూలు చేశారంటూ వాపోయారు దీనిపై అంగన్వాడీ టీచర్ కుంజ భద్రమ్మ విచారణ అధికారికి నా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయి అలాంటి వారిని విడిచి విడిచిపెట్టొద్దంటూ చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు

## ఆర్గానిక్ ఉత్పత్తులతో మెరుగైన ఆరోగ్యం



**ఖమ్మం, మహా:** సేంద్రీయ పద్ధతుల్లో సాగు చేసిన ఆర్గానిక్ ఉత్పత్తుల వినియోగం వల్ల ప్రజలకు మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరం ఎన్ఎస్పీ రోడ్, వీడియోస్ కాలనీ లోని సమీకృత మార్కెట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిరుపయోగంగా ఉన్న నాన్ వెజ్ మార్కెట్ ను ఆర్గానిక్ ఉత్పత్తుల మార్కెట్ గా ఏర్పాటు చేసేందుకు అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. సహజ సిద్ధంగా పండించే పండ్లు, బియ్యం, పలు రకాలైన ఉత్పత్తులను విక్రయించేందుకు మార్కెట్ లో కనీస సౌకర్యాలు కల్పించాలని, మార్కెట్ కు ఆకర్షనీయమైన రంగులు వేయాలని, రైతులకు స్టాల్స్ కేటాయించాలని, వివిధ రకాల సూచనలు చేస్తూ వారం, పది రోజులలోపు అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## గిట్టుబాటు ధర లేక నష్టపోతున్న రైతులు




**ఎర్రుపాలెం, మహా :** మండల కేంద్రంలో జమలాపురం కేశవరావు మెమోరియల్ కళాశాలలో కన్నెబోయిన శ్రీనివాసరావు అధ్యక్షతన తెలంగాణ రైతు సంఘం మండల సదస్సును నిర్వహించారు. సిపిఎం పార్టీ ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సు లో రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్య పరుస్తుందని భారత వ్యవసాయ రంగంపై సామ్రాజ్యవాదులు కన్నువేశారని మోడీ వాళ్లకు వత్తాసు పలుకుతున్నారని అన్నారు. మిరప విత్తనాలను గ్రా ములలో అమ్ముతున్నారని కంపెనీల విత్తనాలను కొన్ని బ్రాండ్లకు డిమాండ్ సృష్టించి అధిక ధరలు అ మ్మి సొమ్ము చేసుకుంటున్నారని విమర్శించారు. తక్కువ ధరల పేరిట కల్తీ విత్తనాలను అంటగట్టి లాభపడుతున్నారని ప్రతి సంవత్సరం రైతులు కల్తీ విత్తనాలు కొని నష్టపోతున్నారని అన్నారు. విత్తనాలు ఎరువులు పురుగు మందులు అధిక రేట్లకు కొనుగోలు చేసి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా అప్పుల ఊబిలోకి కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ఇండియాలోకి దిగుమతి సుంకం లేకుండా అమెరికా వస్తువులు అమ్ముకోవడానికి మోడీ అవకాశం ఇచ్చారని ట్రంప్ చెబుతున్నారని అన్నారు. వాణిజ్య సుంకాల పెంపుదల పేరుతో వాణిజ్య యుద్ధం ప్రకటించటం ద్వారా భారత దేశంలో వ్యవసాయం మరింత సంక్షోభంలోకి వెళ్తుందని ఆందోళన వ్యక్తపరిచారు. దుమ్ముగూడెం సీతారాం ప్రాజెక్ట్ పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో నిధులు ఇచ్చే మంత్రి నిధులు సమకూర్చే మంత్రి వ్యవసాయ మంత్రి ఉన్నా ప్రాజెక్టు నిర్మాణాలకు పూర్తిస్థాయిలో నిధులు ఎందుకు చేయలేక పోతున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. అందాల పోటీల పేరుతో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగ పరుస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రెండున్నర లక్షల ఎకరాల సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు తరలింపు చేయాలంటే పాలేరు రిజర్వాయర్ కు అనుసంధానం చేయడం తప్ప మరో మార్గం లేదన్నారు. గోదావరి జలాలను పాలేరు రిజర్వాయర్ కు తీసుకురాకుండా అనేక కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఎర్రుపాలెం మండలానికి సాగర్ జలాలు మూడవ జోన్ నుండి రెండవ జోన్ లోకి మారుస్తానని చెప్పటం కాదని పనిచేసి నీళ్లు తెప్పించాలని అన్నారు. భారతదేశంలో నూటికి 50% పైన వ్యవసాయ రంగంపై ప్రజల ఆధారపడి ఉన్నారని అన్నారు. భారతదేశ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లు శాసిస్తున్నారని అన్నారు. జూన్ రెండవ తారీకు నుండి జరగనున్న భూభారతి సదస్సులో రైతులకు సంబంధించిన భూ సమస్యలకు దరఖాస్తులు పెట్టుకోవాలని సూచించారు. జూన్ 9వ తారీఖున జరగనున్న దేశవ్యాప్త బంద్ ను జయప్రదం చేయాలని కోరారు. సుందరయ్య వర్ధంతి నాడు అఖిలభారత కిసాన్ సభ నిర్వహించుకోవడం ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, డి వై ఎఫ్ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దాల ప్రభాకర్, రైతు సంఘం నాయకులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరావు, నల్లమోతు హనుమంతురావు, ఆంగోతు వెంకటేశ్వర్లు, స గుర్తి సంజీవరావు, గామాసు జోగయ్య, నాగులవంచ వెంకట్రామయ్య, దూది గం బసవయ్య, రామిశెట్టి సురేష్, షేక్ నాగులమీరా, బేతి శ్రీనివాసరావు, గౌ రాజు రాములు, కూడెల్లి నాగేశ్వరరావు, చిత్తారు కిషోర్, రామిశెట్టి కోటేశ్వరరావు, వెంకట నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే తప్పేంటి?

- నష్ట పోయిన మొక్కలకు నష్టపరిహారం చెల్లించమంటే మీకెందుకు ఉలికిపాటు?
- ఆదివాసులను భయబ్రాంతులకు గురి చేయాలనుకోవడం అవివేకం
- పామాయిల్ రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి
- ఆదివాసి పామాయిల్ రైతు కారం శ్రీరాములు

**దమ్మపేట ,మే19 మహా :** పామాయిల్ రైతుల సమస్యలపై ,ఆఫ్ టైప్ మొక్కల తో నష్టపోయిన పామాయిల్ రైతులకు నష్టపరిహారం అందించాలనే ప్రధాన డిమాండ్లతో మండలంలో గత కొన్ని నెలలుగా ఉద్యమిస్తున్న పామాయిల్ గ్రోయర్స్ సొసైటీ పై కొందరు అసత్య ఆరోపణలు చేస్తూ ,రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని ఆదివాసి పామాయిల్ రైతు కారం శ్రీరాములు ధ్వజమెత్తారు. పామాయిల్ రైతుల సమస్యలపై తమ సంఘం ఆధ్వర్యంలో అనేక విధాలుగా పోరాటాలు చేస్తూ ,పామాయిల్ రైతాంగానికి మేలు చేయాలనే ఏకైక లక్ష్యం తో ముందుకు వెళ్ళే క్రమంలో పామాయిల్ విత్తనాలు సరఫరాలో అవినీతి ని బట్ట బయలు చేస్తున్న సమయంలో రాజకీయ రంగు పులమడం సరికాదని హెచ్చరించారు. ఏదైతే అభివృద్ధి చేశామని ప్రగల్భాలు పలుకుతూ , అంతా తన ఒక్కరి వల్లనే ఈ ప్రాంత రైతాంగం సుభిక్షంగా ఉందని కొందరు పామాయిల్ రైతులు డబ్బాలు కొట్టు కుంటున్నారో.. మరి వారికి ఆఫ్ టైప్ మొక్కల వలన కలిగిన నష్టాలు కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు. అవ్వ పెట్టదు ,అడుక్కతిననివ్వదనే చందంగా పామాయిల్ సంఘంలో బడా నేతలు తమ సమస్యలను పట్టించుకోకుండా, ప్రశ్నించిన వారిపైనే మరలా అసత్య ఆరోపణలు చేస్తూ ఆదివాసీలను భయబ్రాంతులకు గురి చేయాలని ప్రయత్నిస్తే ఊరుకునేది లేదన్నారు.

### రైతు సంక్షేమం కోసమా.....?
### రాజకీయ రగడ కోసమా.....?

ఆఫ్ టైప్ మొక్కల వలన తెలంగాణ ఆయిల్ ఫెడ్ చేసిన ఘరానా మోసాలను ఒక



యూట్యూబ్ చానల్ ద్వారా వరుస కథనాలు ప్రసారం ఐన నేపద్యంలో వాస్తవాలను తట్టుకోలేక మాపై బురద చల్లే ప్రయత్నం కొందరు బడా భూస్వాములు చేస్తున్నారని ఆది వాసి నాయకులు తీవ్రంగా ఆరోపించారు. పామాయిల్ రైతుల సంక్షేమం కావాలా...? లేక రాజకీయ లబ్ది కావాలా....? అంటూ ప్రశ్నించారు. వాస్తవంగా చూస్తే 2016 నుండి 2022 వరకు పామాయిల్ రైతులకు సరఫరా చేసిన మొక్కలలో దాదాపుగా 60 శాతం మొక్కలు ఎదుగుదల లేక రైతులు తీవ్రంగా నష్టపోయారని ,వారికి విత్తన నష్టపరిహారాన్ని ఆయిల్ ఫెడ్ అందించాలని ప్రత్యేకంగా పోరాడుతుంటే... తమ అభిమాన నాయకుల పై అసత్య ఆరోపణలు చేస్తున్నామంటూ మేము చేసే పోరాటాన్ని తప్పుదారి పట్టించడం సరైంది కాదన్నారు. మా పోరాటంలో నిజాయితీ ఉంది గనుకనే ప్రత్యక్ష ప్రసారాలను చూప గలిగామని , మీరు ఆరోపిస్తున్న విధంగా ఏ రాజకీయ నాయకుడిపై తమకు ద్వేషాలు ,విద్వేషాలు లేవని , ఈ ప్రాంత రాజకీయ నాయకుడంటే తమకుకూడా అభిమానం ఉందని కారం తెలిపారు. రాజకీయ లబ్దికోసం ఎవరికి వారు మరొకర్ని తక్కువ చేయాలనుకుంటే అది పొరపాటు అవుతుందన్నారు.

### మొక్కలకు నష్టపరిహారం అడగడం తప్పేంటి....?

వేల ఎకరాల్లో వేల మొక్కలు కొనుగోలు చేసి ,ఆయిల్ ఫెడ్ ద్వారా సబ్సిడీపై మొక్కలు తీసుకొని ఆరుగాలం మొక్కలకు సకలోపచర్యలు చేస్తే ,తీరా మొక్కలు ఎదగకుండా ,పంట చేతికి రాకుండా వాటిపై పెట్టిన పెట్టుబడి తో నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని అందించాలని ,ఆయిల్ ఫెడ్ సంస్థ రెస్పాన్స్ అవ్వాలని పామాయిల్ రైతుగా ప్రశ్నించడం తప్పేంటి...? అంటూ ఆదివాసి గిరిజన పామాయిల్ రైతు ఆగ్రహించారు. ఇన్నేళ్లు గా లేని స్పందన ,ఢత రెండు రోజులనుండి ప్రత్యక్ష ప్రసారాలు ప్రసారం ఐన తర్వాతనే స్పందన వచ్చిందా...? అంటూ ప్రశ్నించారు. రైతుల సమస్యలపై చర్చించడానికి సిద్దంగా ఉంటే బహిరంగ సమావేశం ఏర్పాటు చేసి ఎవరిది తప్పో..ఎవరిది న్యాయమో తేల్చుకోవడానికి సిద్ధమేనా అంటూ బడా రైతుల కు సవాల్ విసిరారు. నిజమైన పామాయిల్ రైతులకు మేలు చేయాలని కోరారు.

## ఆర్కే బార్ అండ్ రెస్టారెంట్ నుండి అక్రమ మద్యం తరలింపు

**వైరా - మహా:** వైరా మండలంలోని ఆర్కే బార్ అండ్ రెస్టారెంట్ నుండి నిబంధనలకు విరుద్ధంగా మద్యం తరలిస్తున్న ఘటన బయటకు వచ్చింది. స్థానిక ఎక్సైజ్ శాఖకు చేరిన విశ్లేషణాత్మక సమాచారంపై పటిష్టమైన దర్యాప్తు చేసి, సుమారు 60 నుంచి 80 కోటర్ల మద్యం బెల్ట్ షాపులకు అక్రమంగా తరలిస్తున్న సమయంలో అక్కడి అధికారులు అధికారపరమైన చర్యలు చేపట్టారు. బార్ అండ్ రెస్టారెంట్ లకు ప్రత్యేక నియమాలు, నిబంధనలు ఉన్నాయి. అవి పాటించడం ద్వారా మాత్రమే ఈ విధంగా మద్యం పంపిణీ చేయవచ్చు. అయితే, వైరాలోని ఆర్కే బార్



అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు ఆ నియమాలను గణనీయంగా ఉల్లంఘిస్తూ, బెల్ట్ షాపులకు మద్యం తరలించడంలో నేరస్తులుగా బయటపడ్డారు. ఈ అపరాధంపై ఎక్సైజ్ అధికారులు చక్కగా సమాచార సేకరణ చేసి, తరలిస్తున్న మద్యం క్వార్టర్లను అదుపులోకి తీసుకుని, అప్పుడు పక్కనే ఉన్న పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఇలాంటి చర్యల వల్ల ఆయా విభాగాల మధ్య అక్రమ వ్యాపారానికి తీవ్రస్థాయిలో అడ్డుకట్ట వేయాలని అధికారులు భావిస్తున్నారు. వైరా ఎక్సైజ్ సీఐ మమతా తెలిపారు, బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు ప్రభుత్వ మద్య నియంత్రణ చట్టాలను ఉల్లంఘిస్తే, వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని. ప్రత్యేకంగా, వారు బెల్ట్ షాపుల అక్రమ కార్యకలాపాలకు పునాదిగా నిలిచితే, జిల్లా అధికారులు సూచించిన విధంగా, కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.




# సీబీఐకే చుక్కలు

**సీబీఐ చేతుల్లో ఐఆర్ఎస్ మాఫియా గుట్టురట్టు**

**బయటపడిన జీవన్ లాల్ బినామీల బంధం**

**అడుగు అడుగునా అవినీతి ... సీబీఐకి సవాలు**

**ఖమ్మం - మహా:** భారతదేశంలో సాధారణంగా లంచాల కేసుల్ని దర్యాప్తు చేసే అధికారులే ఒక అధికారిని తలలు పట్టుకొని చూస్తే అది పెద్ద కథే. కానీ ఇప్పుడు అది నిజంగా జరిగింది. ఈ కథా నాయకుడు ఐఆర్ఎస్ అధికారి జీవన్ లాల్. పల్లెలో జన్మించి పట్టణ పాలసీలో పుట్టినట్లు వ్యవహరించిన ఇతడి దందాలు చూసిన సీబీఐకి అక్షరాలా షాక్ తగిలింది. కోట్ల రూపాయల సంపాదన, బినామీ వ్యవస్థ, క్వాలిటీ భవనాల్లో పెట్టుబడులు, కుటుంబం మీద ఆస్తుల నమోదు %-% ఇదంతా ఒక కమర్షియల్ సినిమా స్క్రిప్ట్ లా ఉంది. కానీ ఇది రియల్! సీబీఐ దర్యాప్తుతో బయటపడిన ఈ కథ ఆర్గనైజ్డ్ క్రైమ్ లా ఉంది. నిజంగా జీవన్ లాల్ వ్యవహారాలు చూసి సీబీఐకి పచ్చి చెమటలు పట్టిన సంగతి వాస్తవం. పన్ను చెల్లింపుదారుల నిధులతో జీవించాల్సిన ప్రభుత్వాధికారినిధులనే తన వ్యక్తిగత స్వార్థాలకు వాడుకుంటే ఏమవుతుంది? న్యాయాన్ని పరిరక్షించాల్సిన పరిపాలనా వ్యవస్థ అధికారి చేతుల్లోనే న్యాయహింస జరగడం చూస్తుంటే ప్రజాస్వామ్య వ్యవస్థ తలదించుకునేలా తయారవుతుంది. కేంద్ర ఆదాయపు పన్ను శాఖలో ఐఆర్ఎస్ అధికారి పదవిలో ఉన్న జీవన్ లాల్ ఆచరణలు ఇప్పుడు సీబీఐని కూడా నిర్ఘాంతపరిచే స్థాయికి తీసుకెళ్లాయి. కేవలం 70 లక్షల లంచం కేసుతో ప్రారంభమైన దర్యాప్తు ఇప్పుడు బినామీ ఆస్తుల సామ్రాజ్యంగా, అశేషంగా వ్యాపించిన అవినీతిరంగ మాఫియాగా మారిపోతోంది. ఇది లంచం కేసు కాదు %-% ఇది ఒక ప్రభుత్వ వ్యవస్థలోనే పతనం పట్ల ప్రజలకు హెచ్చరికగా నిలిచే సంఘటనగా మారింది. ఇప్పుడు వెలుగులోకి వస్తున్న వివరాల ప్రకారం, జీవన్ లాల్ అనేక కంపెనీలతో దందాలు, అనేక రాజకీయ నాయకులతో సంబంధాలు, బినామీ ఆస్తుల చుట్టూ అల్లుకున్న అగాధం%-% ఇవన్నీ కలిపి ఒక రక్తదాహి పాలనను తలపిస్తున్నాయి.

## బినామీ ధనాల మాయాజాలం

జీవన్ లాల్ అనేక విలువైన ఆస్తులను తన భార్య, తల్లి, బంధువుల పేరిట రిజిస్ట్రేషన్ చేయించాడు. కానీ ఆ ఆస్తుల అసలైన డాక్యుమెంట్లు మాత్రం తన ఇంటిలో భద్రంగా ఉంచుకున్నాడని సీబీఐ గుర్తించింది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, ఢిల్లీ వంటి ప్రధాన నగరాల్లో అపార్ట్‌మెంట్లు, ఖరీదైన స్థలాలు, ఖరీదైన వాహనాల వివరాలు ఇప్పుడు విచారణలో వెల్లడి అవుతున్నాయి. ఒక్కో ఆస్తి వెనక ఒక్కో లంచం కథ ఉంది.

## రాజకీయ నేపథ్యం...

వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ కుమారుడిగా జీవన్ లాల్ రాజకీయ నేపథ్యాన్ని కలిగి ఉన్నవాడు. తెలంగాణలో అతని సంబంధాలు, ఆదాయపు పన్ను శాఖలో పదవి పొందడం వెనుక ఉన్న రాజకీయ ప్రేరణలూ ఇప్పుడు విచారణలో భాగంగా మారాయి. ఎవరి ఆశీస్సులతో ఈ అధికారి ఆ స్థాయికి చేరుకున్నాడన్నదే అసలైన ప్రశ్నగా మారింది.

## షాపూర్జీ పల్లోంజీ ఫైళ్ల వ్యవహారం

సీబీఐ మొదట జీవన్ లాల్‌పై దృష్టి పెట్టినది షాపూర్జీ పల్లోంజీ సంస్థకు చెందిన కొన్ని ప్రాజెక్టులపై విధించాల్సిన పన్నులు, ఆ సంస్థ ఫైళ్లను ప్రాసెస్ చేయడానికి లంచాలు వసూలు చేశాడన్న ఆరోపణలతో. కాంట్రాక్టర్లు, టాప్ మేనేజ్‌మెంట్ సీఈఓలతో జీవన్ లాల్ నేరుగా సంప్రదింపులు జరిపిన ఆడియో-వీడియో ఆధారాలు కూడా లభ్యమయ్యాయి.


## సీబీఐ ముందున్న గుట్టు .. అంతర్లీన వ్యవస్థల ఆత్మ పరీక్ష

ఇప్పటి వరకు సీబీఐ తన దర్యాప్తు చరిత్రలో ఎన్నో రాజకీయ, కార్పొరేట్ స్కాంలను పరిష్కరించింది. కానీ జీవన్ లాల్ కేసులో మాత్రం విచారణ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. కారణం ఇది కేవలం ఒక లంచం కేసు కాదు, ఇది కేంద్ర ప్రభుత్వ శాఖల్లో లంచాలుగా మారిన వ్యవస్థపై కుటిల ఆరోపణ. సీబీఐ అధికారులు ఇదే మాట చెప్పారు %-“ఇది ట్రైలర్ మాత్రమే. అసలు సినిమా ఇప్పుడు మొదలవుతోంది.”

## సీబీఐ ముందున్న గుట్టు ..

ఇప్పటి వరకు సీబీఐ తన దర్యాప్తు చరిత్రలో ఎన్నో రాజకీయ, కార్పొరేట్ స్కాంలను పరిష్కరించింది. కానీ జీవన్ లాల్ కేసులో మాత్రం విచారణ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. కారణం %-% ఇది కేవలం ఒక లంచం కేసు కాదు, ఇది కేంద్ర ప్రభుత్వ శాఖల్లో లంచాలుగా మారిన వ్యవస్థపై కుటిల ఆరోపణ. సీబీఐ అధికారులు ఇదే మాట చెప్పారు -“ఇది ట్రైలర్ మాత్రమే. అసలు సినిమా ఇప్పుడు మొదలవుతోంది.”

## ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి




**ఖమ్మం – మహా:** ఖమ్మం సర్కిల్‌లో ప్రతి సోమవారం 'విద్యుత్ ప్రజావాణి' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాస చారి తెలిపారు. వినియోగదారులకు మరింత చేరువై, వారి ఫిర్యాదులకు వేగవంతంగా పరిష్కారం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని 2024 జూన్ 17న ప్రారంభించామని తెలిపారు. ఇప్పటి వరకు 201 ఫిర్యాదులు వచ్చి, వాటిలో 195 పరిష్కరించామని వెల్లడించారు. బిల్లుల సమస్యలు, మీటర్ల మార్పులు, సరఫరాలో సమస్యలు, పేరు/క్యాటగిరీ మార్పులు, ప్రమాదకర స్థంబాలు తదితర అంశాలపై ఫిర్యాదులు వస్తున్నాయని పేర్కొన్నారు. సర్కిల్ పరిధిలోని అన్ని కార్యాలయాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు డివిజన్, ఈఆర్వో, సబ్ డివిజన్, సెక్షన్ ఆఫీసుల్లో, మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు సర్కిల్ ఆఫీసులో వినియోగదారులు ఫిర్యాదులు చేయవచ్చని చెప్పారు. వినియోగదారుల ఫిర్యాదులపై సమీక్షలు జరిపి, పరిష్కారం కోసం అధికారులను సమన్వయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమం ఉద్యోగులు–వినియోగదారుల మధ్య సత్సంబంధాలకు దోహదపడుతుందని శ్రీనివాస చారి తెలిపారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో బీపీ, షుగర్ పరీక్షలు




**మధిర – మహా:** మధిర టౌన్ పరిధిలో ప్రజా ఆరోగ్యంపై అవగాహన పెంచే లక్ష్యంతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దెందుకూరు వైద్య బృందం ఆధ్వర్యంలో బీపీ, షుగర్ పరీక్షల ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బానోత్ కళావతి భాయ్, జిల్లా సంక్రమిక వ్యాధుల నియంత్రణాధికారి డా. రామారావు ఆదేశాల మేరకు చేపట్టినట్టు డాక్టర్ పృథ్వీరాజ్ నాయక్ తెలిపారు.ఈ శిబిరాల్లో ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, ప్రజలు తమ ఆరోగ్య స్థితిని పరీక్షించుకోగలుగుతున్నారు. ముందుగా తాశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి, అప్పటికి అక్కడికొచ్చిన కొంతమంది ప్రజలకు బీపీ, షుగర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. తదుపరి ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, ఐకేపీ (ఇంటెన్సివ్ కమ్యూనిటీ పార్టిసిపేషన్) సిబ్బంది కొంతమందికి కూడా పరీక్షలు చేశారు.

## గ్రామపంచాయతీకి ప్రత్యేక అధికారి నియమించాలి



**టేకులపల్లి – మహా:** గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులు లేకపోవడంతో గ్రామాల అభివృద్ధి నిధులు కొరతతో అభివృద్ధి కుంటుపడుతుందని, ప్రగతిశీల యువజన సంఘం. తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ డిమాండ్ చేశారు. పంచాయతీలకు ప్రత్యేక అధికారులు లేక పూర్తిస్థాయి ఎంపీడీవో రవీందర్ రావు. వ్యక్తిగత సెలవులలో ఉండడంతో గ్రామపంచాయతీలలో పనులు జరగక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉంది. గ్రామాల్లో వీధిలైట్లు బ్లీచింగ్ పౌడర్ లేక గ్రామస్తులు తీవ్ర ఆగ్రహంతో గ్రామంలో ప్రజలు పరిస్థితులు సర్పంచుల పదవీకాలం ముగిసి చాలాకాలమైన నేటికీ ఎన్నికలు జరిగిని పరిస్థితి గ్రామపంచాయతీలో పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక అధికారి నియమించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని నోముల భానుచందర్ డిమాండ్ చేశారు.

## టేకులపల్లి తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ముత్తయ్య



**టేకులపల్లి – మహా:** టేకులపల్లి మండలం నూతన తాసిల్దార్ గా పి ముత్తయ్య బాధ్యతలు స్వీకరించారు మండలంలో డిప్యూటీ తాసిల్దార్ విధులు నిర్వహిస్తూ నాగ భవాని ట్రాన్స్ఫర్ అవ్వడంతో ముత్తయ్య బాధ్యతలు స్వీకరించారు

# ప్రజావాణి దరఖాస్తులకు పరిష్కారమే లక్ష్యం

### ప్రజా వినతులపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశం



**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యలకు ప్రతిస్పందనతో నిలిచింది. మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య స్వయంగా హాజరై ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారు ఎలాంటి సమస్యను ఎదుర్కొంటున్నారు, ఎక్కడి నుంచివచ్చారు అనే వివరాలను తెలుసుకుని సంబంధిత విభాగాల అధికారులకు తక్షణమే అప్పగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, 'ప్రతి దరఖాస్తును గంభీరంగా పరిశీలించాలి. రెవెన్యూ, సౌకర్యాల నిర్వహణ, శానిటేషన్ వంటి కీలక అంశాలపై ప్రజల నుంచి వచ్చిన వినతులపై వెంటనే స్పందించాలి. శానిటేషన్‌కు సంబంధించిన ఫిర్యాదులను పరిష్కరించిన అనంతరం సమస్య పరిష్కారమైందని సూచించే ఫోటోలు తీసి నేరుగా నాకు పంపించాలి,' అని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ అభిలాష్ అగస్త్య హాజరైన ప్రతి పౌరుని వినతిని ఏకాగ్రతతో వినడం, వాటి పరిష్కారానికి తగిన దిశానిర్దేశం చేయడం ద్వారా ప్రజలతో నేరుగా అనుబంధం ఏర్పరచుకునే ప్రయత్నం చేశారు. ''ప్రతి ఒక్క దరఖాస్తు వెనుక ఒక బాధితుని సమస్య ఉంటుంది. అలాంటి సమస్యలు నిర్లక్ష్యంతో వదిలేస్తే, మానవతా విలువలకే విఘాతం కలుగుతుంది. అందువల్ల ప్రతి వినతిపై చర్య తప్పనిసరి'' అని ఆమె అన్నారు. వచ్చిన ప్రతి అర్జీపై స్పందించే విధంగా, అవసరమైతే విభాగాధిపతుల దగ్గర నుండి సిబ్బంది వరకు క్రమం తప్పకుండా సమన్వయం జరగాలని, ప్రజల సమస్యలు పెండింగ్‌లో ఉండే పరిస్థితి ఉండకూడదని ఆమె హితవు పలికారు. ఈ ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల వినతులను నేరుగా స్వీకరించి, వాటికి వెంటనే పరిష్కారం చూపించాలనే సంకల్పంతో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ముందుకు సాగుతోంది. సమర్థవంతమైన పాలన, ప్రజలతో నేరుగా కమ్యూనికేషన్ ద్వారా విశ్వాసాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహించనున్నట్టు కమిషనర్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే బోగస్



**మహా భద్రాచలం:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అనేక అవకతవకలు జరిగాయనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో తక్షణమే ఇందిరమ్మ ఇండ్ల రీ సర్వేను నిర్వహించాలని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. భద్రాచలం నియోజకవర్గంలోని భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాలలో అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ ఇష్టా రీతిగా వ్యవహరించి గ్రామపంచాయతీ కార్యదర్శులను చెప్పుచేతల్లో పెట్టుకొని తమకు అనుకూలమైన వారికి, అనర్హులైన వారికి ఇండ్లు కేటాయించారని అనేకమంది చేసిన ఆరోపణలు తమ దృష్టికి వచ్చాయన్నారు. నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందడం లేదని, బిల్డింగులు, భూములు, వాహనాలు ఉన్న వారి పేర్లనే ఇండ్ల సర్వేలో చేర్చారని తెలిపారు. నిరుపేదలు, జాగా ఉండి ఇండ్లు లేనివారికి, కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లవారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించలేదని ఇది వాస్తవమని పేర్కొన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ భద్రాచలం నియోజకవర్గంలో పూర్తిస్థాయి విచారణ చేసి తప్పుడు సర్వే చేసి అనర్హులకు ఇండ్లు కేటాయించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేతల కుటిల బుద్ధి బట్టబయలైందని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించాల్సింది నాయకులు కాదని, అధికారులకు ఈ విషయం సోయలేదని ఆరోపించారు. సర్వేను రాజకీయ నాయకులు నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ఈ అక్రమ సర్వే పై తగు చొరవ తీసుకొని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో అధికారులు తప్పులు చేస్తే వారి ఉద్యోగాలకి ఎసరు వస్తుందని ఆయన హెచ్చరించారు. రీ సర్వే చేసి అర్హులను ఎంపిక చేయకపోతే, అక్రమ సర్వే పేర్ల జాబితాను కోర్టు దృష్టికి తీసుకువెళ్లి నిజమైన లబ్ధిదారులకు మేలు జరిగేంతవరకు న్యాయపోరాటం చేస్తామని పూనెం ప్రదీప్ కుమార్ హెచ్చరించారు.

## సామాన్యుడిలా ఎమ్మెల్యే

**మహా భద్రాచలం:** తన అసెంబ్లీ నియోజకవర్గంలో ఏ సమస్య అయినా... అధికారులను ఆదేశించి పని చేయుంచుకునే ఎమ్మెల్యే లను చూసాం. కానీ భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఒక సామాన్యుడిలా... ప్రతి సోమవారం ఐ టీ డి ఏ కార్యాలయంలో జరిగే ప్రజా దర్బారు కు ప్రజలతో పాటు తానూ ఒకడిలా వెళ్లి పి ఓ రాహుల్ కు వినతి పత్రం అందజేశారు. వివరాలలోకి వెళ్తే... తన నియోజకవర్గం లోని దుమ్ముగూడెం మండలానికి చెందిన గిరిజన గ్రామాలలో అనేక సమస్యలు ఉన్నాయని ఆ మండలానికి చెందిన ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు. ఒక్క ఫోన్ చేసి ఐ టీ డి ఏ పి ఓ కి చెప్తే సరిపోతుంది. కానీ ఎమ్మెల్యే వెంకట్రావు సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజలను వెంటపెట్టుకుని ప్రజాదర్బార్ లో సమస్యలతో కూడిన వినతి పత్రం పి ఓ కి అందజేసి శభాష్ అనిపించుకున్నారు.



# మెరిసిపోతున్న ఖమ్మం

## నగర సౌందర్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న మున్సిపాలిటీ

**ఖమ్మం – మహా:** ఖమ్మం నగరాన్ని ఆకర్షణీయంగా, పర్యావరణానికి అనుకూలంగా తీర్చిదిద్దే దిశగా నగరపాలక సంస్థ ప్రతిష్టాత్మకంగా 'నగర సౌందర్య పథకం'ను అమలు చేస్తోంది. ఈ కార్యక్రమం కింద నగరంలోని ప్రధాన రహదారుల మధ్య ఉన్న డివైడర్లపై రంగురంగుల పూల మొక్కలను నాటించడం ద్వారా ఖమ్మం నగరానికి సరికొత్త శోభను అద్దారు. పచ్చదనం పరంగా కూడా ఈ కార్యక్రమం ప్రజల మనసు గెలుచుకుంటోంది. పర్యావరణ పరిరక్షణకు తోడుగా, పౌరుల్లో గ్రీన్ జీవన శైలిపై అవగాహన పెరుగుతోంది. నిత్యం ఈ మొక్కలకు నీరు పట్టించడం, ములచెట్ల తొలగింపు (వీడింగ్) వంటి నిర్వహణ చర్యలు జాగ్రత్తగా చేపడుతున్నారు. మొక్కల పెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, వాటిని సమర్ధవంతంగా పరిరక్షిస్తున్నారు. ఈ క్రమంలో డివైడర్లపై నాటిన పూల మొక్కలు కేవలం దృశ్యరంగాన్నే మెరుగుపరచడమే కాకుండా, వాతావరణాన్ని శుద్ధి చేయడంలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రకృతి ప్రియ నగరంగా ఖమ్మంను తీర్చిదిద్దే ప్రయత్నానికి ఇది మునుపెన్నడూ లేని విధంగా మార్గదర్శకంగా నిలుస్తోంది. ఈ సుందరీకరణ కార్యక్రమం ప్రజలందరిలో ప్రశంసలందుకుంటోంది. నగరంలో నడిచే ప్రతి ఒక్కరూ ఈ



పచ్చదనాన్ని ఆస్వాదిస్తూ, నగరపాలక సంస్థకు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఖమ్మం నగరాన్ని పచ్చదనంతో కళకళలాడే పట్నంగా మలచాలనే సంకల్పంతో, ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా కొనసాగించేందుకు మున్సిపల్ అధికారులు కృషి చేస్తున్నారు.

## దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలి



**నేలకొండపల్లి, మే 19 మహా:** తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను తెలంగాణ దివ్యాంగుల జేఏసీ బృందం కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో టీడీజేఏసీ బృందం కలిసి దివ్యాంగుల పరిస్థితి ని వివరించారు. వివిధ సమస్యల ను వివరిస్తూ కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా టీడీజేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య మాట్లాడారు...ఇందిరమ్మ ఇళ్లలో దివ్యాంగులకు ప్రతీ గ్రామంలో 5 శాతం ఇళ్ల ను కేటాయించాలని కోరారు. రాజీవ్ యువ వికాసం పథకంలో కూడ ఐదు శాతం మంజూరు చేయాలని కోరారు. తమ న్యాయమైన కోర్కెలను జిల్లా వ్యాప్తంగా అమలు చేయాలని కోరారు. మంగాపురంతండా లో తేజావత్ వెంకటేశ్వర్లు ఆయన భార్య కూడ ఇరువురు దివ్యాంగులే అన్నారు. కానీ వారికి ఇంటిని మంజూరు చేయలేదని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ న్యాయం చేస్తామని చెప్పారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రామకృష్ణ, బ్రహ్మయ్య, వెంకట్, గోపిరాజ్, రేణుక' తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో ఎమ్మెల్యే రాందాస్ సమీక్ష



**వైరా, మహా:** వైరా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ తన క్యాంపు కార్యాలయంలో వైరా నియోజకవర్గానికి చెందిన ఐదు మండలాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ నెల 24న వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. 80కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొనే ఈ జాబ్ మేళాలో 5000కి పైగా ఉద్యోగాలు అందుబాటులో ఉండనున్నాయని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రతి గ్రామంలో పబ్లిసిటీ చేయాలని, యువతకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమం విజయవంతం కావాలని ఆయన ఆశించారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, టీపీసీసీ కార్యదర్శి నూతి సత్యనారాయణతో పాటు పలువురు నాయకులు, అధికారులు, పోలీసు శాఖ, విద్యాశాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశపరీక్ష ఫలితాలు విడుదల

**కారేపల్లి, మహా:** తెలంగాణ మోడల్ స్కూళ్ళలో 6 వ తరగతితో పాటు 7,8,9,10 తరగతులలో ఖాళీగా ఉన్నా సీట్లకు ఈనెల 27న నిర్వహించిన ప్రవేశపరీక్ష ఫలితాలు విడుదల అయినట్లు సింగరేణి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.ప్రేమ్‌కుమార్ తెలిపారు. సోమవారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ ప్రవేశ పరీకా ఫలితాల మెరిట్ జాబితాను పాఠశాల నోటీస్ బోర్డుపై ఉంచినట్లు తెలిపారు. ప్రవేశం పొందగోరే విద్యార్ధులు తమ ఒరిజినల్ విద్యార్హాత ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, కులం, ఆధాయ ధృవీకరణ పత్రాలు, మూడు పాస్ ఫోటోలు, బ్యాంకు ఖాతా జిరాక్స్‌లతో హాజరుకావాలన్నారు. ప్రవేశాలను ఈనెల 20వ తేది నుండి జూన్ 1వ తేదిలోపు ఉంటుందన్నారు. విద్యార్థులు వెంటనే రిపోర్టు చేయాలని కోరారు.

## కారేపల్లిలో ఘనంగా సుందరయ్య వర్ధంతి



**కారేపల్లి, మహా:** నిరాడంభరతకు నిలువుదట్టం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్రలు అన్నారు. సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతిని కారేపల్లిలోని భాగం రామనర్సయ్య భవన్‌లో ఘనంగా నిర్వహించారు.సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన బాటలో ప్రయనిస్తామని నూతన సభ్యులతో ప్రమాణం చేయించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి దిశా నిర్దేశం చేసిన మహా నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు. చట్టసభలలో ప్రజల కోసం ఎలా పని చేయాలో నిరూపించి చూపిన నిరాంబర జీవి అని కొనియాడారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు తలారి దేవ ప్రకాష్, వైరా డివిజన్ కమిటీ సభ్యులు కొండబోయిన ఉమావతి, పార్టీ శాఖ కార్యదర్శి అన్నవరపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి హాజరు కాని అధికారులపై పిర్యాదు

**కారేపల్లి ,మహా:** మండలం లో నిర్వహిస్తున్న ప్రజావాణి కి హాజరుకాని అధికారులపై కలెక్టర్‌కు పిర్యాదు చేయనున్నట్లు తహసీల్ధార్ సంపత్‌కుమార్ తెలిపారు. మండల స్ధాయిలో పరిష్కారం దొరికే ప్రజా సమస్యలను మండలంలోనే పరిష్కరించటానికి ఏర్పాటు చేసిన ప్రజావాణికి కొందరు అధికారులు హాజరు కావటం లేదన్నారు. వారి వివరాలను కలెక్టర్‌కు నివేదించటం జరుగుతుందన్నారు. ప్రజలు అందజేసిన పిర్యాదులు, అభ్యర్తలను అయా శాఖల అధికారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. కారేపల్లిలో స్మశాన వాటికలో సౌకర్యాలు కల్పించాలని కారేపల్లి రైల్వే బోర్డు సభ్యులు తురక నారాయణ అధికారులకు వినతిపత్రం అందజేశారు. నీరు, విద్యుత్, షెడ్ రిపేరు వంటి వాటిని చేయించాలని కోరారు.



## వీఆర్ఏ కుటుంబానికి గౌసుద్దీన్ సాయం




**కారేపల్లి, మహా:** సింగరేణి మండల కేంద్రాని కి చెందిన వీఆర్ఏ వేమూరి వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్కె.గౌసుద్దీన్ సోమవారం ఆర్ధిక సాయం అందజేశారు. వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన గౌసుద్దీన్ కుటుంబానికిరూ.5వేల నగదు, 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చి సానుభూతిని తెలిపారు. బాధితులకు అండగా ఉంటూ సాయం అందిస్తున్న గౌసుద్దీన్ సేవలను గ్రామస్తులు కొనియాడారు. ఈకార్యక్రమంలో మణిగొండ నాగేశ్వరరావు, ఖలీలుల్లాఖాన్, చెవుల అనిల్‌కుమార్, నాగమణి, ఉదయ్, నరేష్, అబ్దుల్‌వాయిబ్, కాంతయ్య, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం గుమ్మాన తిరంగ రెపరెప

- జాతీయవాదంతో పెల్లుబికిన నగరం
- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు
- ఆపరేషన్ సిందూర్ విజయవంతం పట్ల హర్షాతిరేకాలు
- ట్యాంక్ బండ్ నుండి స్టేడియం వరకు భారీ ర్యాలీ
- హాజరైన భారత మాజీ ఆర్మీ జవాన్లు.. సన్మానించిన తిరంగ కమిటీ.




**ఖమ్మం – మహా:** జాతీయ జెండాలతో.. జై జవాన్ జై కిసాన్ నినాదాలతో.. ఉగ్రవాదంపై వ్యతిరేకతతో.. జాతీయ గీతాలతో.. జాతీయ వాదంతో ఖమ్మం నగరం అటుడికి పోయింది. శ్రీనగర్ లోని పెహల్గావ్ లో జరిగిన ఉగ్రవాద దాడిలో సింధూరం కోల్పోయిన ఆడపడుచుల మనోవేదనకు ప్రతీకగా జరిగిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం పట్ల దేశవ్యాప్తంగా తిరంగ్ యాత్ర జరుగుతున్న విషయం విధితమే. అందులో భాగంగా సోమవారం ఖమ్మం నగరంలో తిరంగ్ యాత్ర జరిగింది. భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు నేతృత్వంలో, ఆ పార్టీ రాష్ట్ర నాయకులు సన్నే ఉదయ్ ప్రతాప్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని ట్యాంక్ బండ్ నుండి సర్దార్ పటేల్ స్టేడియం వరకు వేలాదిమంది జాతీయ వాదులు ర్యాలీలో పాల్గొని జవాన్లకు అనుకూలంగా నినాదాలు చేసారు. తొలుత లకారం ట్యాంక్ బండ్ వద్ద మాజీ ఆర్మీ జవాన్లను నెల్లూరు కోటేశ్వరరావు శాలువాలతో సత్కరించి, ఘనంగా సన్మానించారు. అనంతరం చిన్నారులు దేశాభిమానంతో చేసిన నృత్యాలు జాతీయ వాదులను అలరింపజేశాయి. సర్దార్ పటేల్ స్టేడియంలో జాతీయ వాదులు అంతా కలిసి సామూహిక జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ రహల్గా ఆడపడుచుల ఐదోతనాన్ని తుడిచి వేసిన ఉగ్రవాదంపై ప్రధాని నరేంద్ర మోడీ ఆపరేషన్ సింధూర్ పేరుతో చేసిన యుద్ధం పాకిస్తాన్ కు చెంపపెట్టు లాంటిదని, ఇంతటి ధైర్య సాహసాలను ప్రదర్శించి ఆపరేషన్స్ సింధూర్ ను విజయవంతం చేసిన ప్రధాని నరేంద్ర మోడీ, భారత ఆర్మీ జవాన్లకు మద్దతుగా తిరంగ యాత్ర నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరైన మేధావులు, పుర ప్రముఖులు, విద్యార్థులు, యువకులకు ఈ సందర్భంగా కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా జాతీయవాదులు, దేశ అభిమానులు, యువకులు, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట తహశీల్దార్‌గా భగవాన్ రెడ్డి



**దమ్మపేట ,మే 19మహా:** ఏజెన్సీ మండలకేంద్రమైన దమ్మపేట కు గత కొంతకాలంగా తహశీల్దార్ లేక అనేక విధాలుగా ఇబ్బంధులు ఎదుర్కొంటున్న మండల ప్రజలకు సోమవారం ఊరట కలిగింది.మండల తహశీల్దార్ గా బి.భగవాన్ రెడ్డిని నియమిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలక్టరేట్ జితేష్ వి పాటిల్ ఆదేశాలు జారీ చేయడంతో ఈ మేరకు భగవాన్ రెడ్డి సోమ వారం తహశీల్దార్ గా విధులలో హాజరయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది డి.టి వాణి ,ఆర్ .ఐ లు బిక్షమయ్య ,స్వామి , భూభారతి ఆపరేటర్ రమేష్ ,సీనియర్ అసిస్టెంట్లు, ఇతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. భూభారతి చట్టం పై జూన్ 2వ తేదీ నుండి గ్రామ సభలు నిర్వహించనున్న తరుణంలో మండల తహశీల్దార్ ప్రత్యేక పాత్ర అవసరం ఉంది కాబట్టి జిల్లా కలక్టరేట్ హుటాహుటిన తహశీల్దార్ ల నియామకాలు జిల్లా వ్యాప్తంగా భర్తీ చేసినట్లు పలువురు చర్చించుకుంటున్నారు.

# జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాల్లో సంతాప సభ

**భద్రాద్రి కొత్తగూడెం, మే 19 (మహా):** కొత్తగూడెం జిల్లా కోర్టులో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఆర్. రుక్మిణి (58) ఆదివారం అకాలమరణం పొందిన విషయం పాఠకులకు విదితమే. ఆమె మృతి పట్ల సోమవారం కొత్తగూడెం న్యాయశాఖ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాల్లో సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాన జిల్లా న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ, 'రుక్మిణి సౌమ్యంగా, క్రమశిక్షణతో తన విధులు నిర్వర్తించారని, ఎవరినీ బాధ పెట్టకుండా, అందరితో సత్సంబంధాలు కలిగిన వ్యక్తి అని, ఆమె మృతి, వారి కుటుంబానికి తీరని లోటని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. జిల్లా న్యాయ సేవాధికారం కార్యదర్శి ఎం. రాజేందర్, స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ సంతాపం ప్రకటించారు.



# మార్కెట్‌లోకి నకిలీ విత్తనాలు

# రైతన్నా జర జాగ్రత్త!

**ఖమ్మం – మహా:** తెలంగాణలో వానాకాలం సాగు సీజన్ ప్రారంభానికి ముందే నకిలీ విత్తనాల ముఠాలు మళ్లీ మాయాచాటాలు మొదలుపెట్టాయి. రైతుల అమాయకత్వాన్ని, చదువుల లోపాన్ని, ఆశను ఆసరాగా చేసుకొని తక్కువ ధర, అధిక దిగుబడి అనే బూటకపు హామీలతో నకిలీ విత్తనాలు అమ్ముతున్నారు. ''బిటి–3 విత్తనాలు'' పేరిట నిషేధిత విత్తనాలను ప్రమోట్ చేస్తూ, ఆరోగ్యానికి హాని కలిగించే కంటెంట్ ఉన్న ఉత్పత్తులను గ్రామాల్లో తిరుగుతూ విక్రయిస్తున్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో పది మందికిపైగా కేన్సర్ బారినపడ్డారు. ఇది కేవలం వ్యవసాయ నష్టం మాత్రమే కాదు – ఆరోగ్యానికీ, భవిష్యత్తుకీ ముప్పుగా మారుతోంది. ప్రభుత్వ అధికారుల దృష్టికి రాకుండానే తెల్లవారుఝామున, రాత్రివేళల్లో గ్రామాల్లోకి ప్రవేశించి రైతులను మభ్యపెట్టే ఈ ముఠాలను గుర్తించేందుకు రైతుల సహకారం అత్యవసరం. నకిలీ విత్తనాలు అమ్మే వారిని పట్టించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుంది. ప్రతి రైతు అప్రమత్తంగా ఉండాలి – నకిలీ విత్తనాల వలలో పడి ప్రాణాలతో ముప్పు తెచ్చుకోకండి.

## వానాకాలం ముందస్తు మాయ..

## విత్తనాల వేటలో గ్రామీణ రైతులు.

వానాకాలం మొదలయ్యే సరికి రైతులు మంచి విత్తనాల కోసం ఆలోచనలు ప్రారంభిస్తారు. ఇదే సమయంలో, తక్కువ ధర, అధిక దిగుబడి హామీలతో మాయ మాటలు చెబుతూ గ్రామాల్లోకి ప్రవేశించే నకిలీ విత్తనాల ముఠాలు పొలం నాశనం చేసే దిశగా అడుగులు వేస్తున్నాయి. ''మేము ఇస్తున్న విత్తనాలు మార్కెట్‌లో దొరకవు'', ''ఇవి బిటి–3 విత్తనాలు, కలుపుమందులు అవసరం లేదు'', ''దిగుబడి రెట్టింపు అవుతుంది'' అంటూ చెప్పేవారు నిజానికి రైతుల నమ్మకాన్ని దుర్వినియోగం చేసేవారే.

ఈ ముఠాలు ముందుగా గ్రామంలో ఏజెంట్‌ను నియమిస్తారు. వాడికి తగిన కమీషన్ ఇస్తారు. ఆ ఏజెంట్ సాయంతోనే వారు భరోసా కలిగించే మాటలతో రైతుల వద్దకు చేరతారు. మన ఊరిలో పేరున్న రైతుల పేర్లు వాడుతూ – ''వాళ్లంతా వేసిన విత్తనాలే ఇవే'' అంటూ నమ్మకాన్ని కలిగిస్తారు. షాప్ ధరల కన్నా తక్కువ రేటు చెప్పి, రెంటు, బిల్, గుమస్తా ఖర్చులు లేవు అంటూ షాపులపై అపనిందలతో రైతుల విశ్వాసం దూరం చేస్తారు.

## బిటి-3 విత్తనాల ప్రమాదకర ప్రభావం

బిటి–3 విత్తనాలను గతేడాది ప్రభుత్వమే నిషేధించింది. అవి ఆరోగ్యానికి హానికరమని, మానవులలో క్యాన్సర్‌కు కారణమవుతున్నాయని నివేదికలొచ్చాయి. కానీ ''కలుపు మందులు అవసరం లేదు'', ''ఖర్చులు తగ్గుతాయి'' అనే ఆకర్షణతో రైతులు మళ్లీ వాటిని వాడే అవకాశాలున్నాయి. ఇప్పటికే వివిధ గ్రామాల్లో 5 నుంచి 10 మంది రైతులు లేదా కూలీలు అనారోగ్యానికి గురవుతున్నారు. ఈ నిషేధిత విత్తనాలను విస్తరించడం ప్రజారోగ్యాన్ని ప్రమాదంలో నెట్టే చర్యగా వ్యవహరించాలి.



## రైతులు ఏమి చేయాలి?

- గుమ్మస్తాలు లేకుండా, బిల్ రుసుములు లేకుండా విక్రయించే విత్తనాలను కొనకూడదు.
- లూస్ విత్తనాలు, ప్యాకెట్‌పై కంపెనీ పేరు లేకుండా ఉన్నవాటిని ఖచ్చితంగా తిరస్కరించాలి.
- ఏ విత్తనమైనా ఒరిజినల్ బిల్, లైసెన్స్ ఉన్న డీలర్ వద్ద కొనాలి.
- విత్తనాలు అమ్మే వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా అనిపిస్తే, వెంటనే వ్యవసాయ అధికారికి సమాచారం ఇవ్వాలి.
- మీ ఊరిలో బిటి–3 విత్తనాలు అమ్మితే, ఆరోగ్య పరిరక్షణ కోణంలో పోలీసులకు ఫిర్యాదు చేయాలి. నకిలీ విత్తనాలు విక్రయించడం విత్తన చట్టం ప్రకారం నేరం. దీనిపై కేసు నమోదు చేస్తే పి.డి. యాక్ట్ వర్తించవచ్చు. రైతులు బిల్ లేకుండా విత్తనాలు కొనడం వల్ల న్యాయ సహాయం పొందలేరు. విత్తనం నష్టం కలిగిస్తే నష్ట పరిహారం కోసమూ బిల్ అవసరం.
- రైతులు అప్రమత్తంగా ఉండి, వ్యవసాయశాఖతో సహకరిస్తేనే ఈ ముఠాలకి చెక్ పెట్టగలుగుతాం. ప్రతి గ్రామంలో రైతులు అవగాహన కలిగి ఉండాలి. ఉచితంగా లభించే విత్తన సాయంలకు ప్రభుత్వ సహాయం తీసుకోవాలి.